# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 14 | మార్చి | 2025 | పేజీలు: 7


ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా

## హోలీ పండుగను జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ పోస్టులు

నదులు, వాగులు, చెరువులలో ఈతరాని వారు వెళ్లకూడదు

ఇతరుల అనుమతి లేకుండా రంగులను పుయ్యరాదు

వాహనం నడిపే క్రమంలో రం గులను వేయకూడదు

తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలి

5

ఎన్నికల ప్రక్రియపై క్రమం తప్పకుండా

# రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి.సుదర్శన్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియపై ఎప్పటికప్పుడు తరచుగా క్ర మం తప్పకుండా రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశాలు ఏ ర్పాటు చేస్తూ ఉండాలని తెలం గాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానా ధికారి సి. సుదర్శన్ ఆదేశించా రు.చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ అధ్యక్షతన గురువారం రాజకీ య పార్టీలతో నిర్వహించే స మావేశానికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధి కారులతో నిర్వహించిన వీడి యో కాన్ఫరెన్స్ లో జిల్లా కలె క్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఓటరు జాబితా, ఎన్నికల ని ర్వాహణ తదితర వాటితో ము డిపడిన అంశాల గురించి చ ర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశా లు నిర్వహించాలని రాష్ట్ర ప్ర ధాన ఎన్నికల అధికారి సి.సు దర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు,

..మిగతా 2లో



మాదిగలను నమ్మించి మోసం చేసిన

# సీఎం రేవంత్ రెడ్డి

మాదిగల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ

రాజకీయ మూల్యం చెల్లించుకుంటుంది

మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన వ్యక్తం చేసిన నాయకు లు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాదిగ లను నమ్మించి మోసం చేశార ని, మాదిగల ఆగ్రహానికి కాంగ్రె స్ పార్టీ రాజకీయ మూల్యం చె ల్లించు కుంటుందని అన్నారు. గురువారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో రెండవ రోజు ఎమ్మా ర్పీఎస్ నిరసన దీక్షలో భాగం గా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు లు ఆరెల్లి మల్లేష్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని వినూ త్న రీతిలో మోకాళ్ళపై కూర్చొ ని నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ చట్టం చేయకుండానే అన్ని ఉద్యోగా ల ఫలితాలను వెల్లడిస్తూ మా లల రాజకీయ పలుకుబడికి భయపడి సీఎం సీటు పోతుం దని పిరికి అసమర్ధత సీఎం రేవంత్ రెడ్డి మాదిగ జాతికి తీ రని అన్యాయం చేస్తూ మోసం చేశారని అన్నారు. ఒకవైపు ప్ర జాపాలన అంటూ మరోవైపు మాదిగలకు శాపంగా పాలన కొనసాగిస్తున్నారని విమర్శిం చారు. ఉద్యోగాలన్నీ మాలల కు ఉత్త వర్గీకరణ మాదిగలకు చేయడమంటే ముమ్మాటికి నమ్మకద్రోవమే నని అన్నారు. ఈ మోసాన్ని దగా కుట్రను మా దిగ జాతి ఏనాడైనా ప్రతికారం తీర్చుకోని, ఏమాదిగలతో అ యితే నేను ఈ స్థాయికి ఎదిగి న అని

..మిగతా 2లో

# కేసుల నమోదులో జాప్యం చేయవద్దు




జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఘన్పూర్ చెక్పోస్ట్ ను పరిశీలిం చిన జిల్లా ఎస్పీ

బోథ్, బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ లో ఆకస్మికంగా పరిశీ లించిన జిల్లా ఎస్పీ

సిబ్బంది కేటాయించిన విధుల ను సక్రమంగా నిర్వర్తిం చేలా చూడాలి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** కేసుల నమోదులో చాప్యం చే యకుండా సక్రమంగా కేసుల న మోదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి యజేశారు. ఆదిలాబాద్ జిల్లా లోని బోథ్, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. బోథ్ పో లీస్ స్టేషన్ నందు ఒక మొక్క నాటి పరిసరా లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాలపై వాటి స్థితి గతు లపై అధికారులను అడిగి తె లుసుకున్నారు. జిల్లా ఎస్పీ పో లీస్ స్టేషన్లో

..మిగతా 2లో



సంఘటన జరిగిన తక్షణమే

# స్పందించాలి

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

4

# మెప్మాలో.... మెక్కుడేనా...?

**జనాలని ముంచి ... జల్సాగా తిరిగి ..?**
**సస్పెండ్ అయి మళ్ళి**
**ఉద్యోగం పొందిన వైనం ...**
**రాజకీయ అండదండలతో మ రుగున**
**పడిన హీనా సమాఖ్య కేసు ..!**

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ మునిసిపాలిటి లో గత పది పన్నెండు సంవ త్సరాల క్రితం హీనా సమాఖ్య లో జరిగిన ఆర్థిక అవకతవక లపై సంబందిత వ్యక్తి పై కేసు నమోదు చేసి అప్పటి సిబ్బంది అయిన ఓ పట్టణ సమన్వయ కర్త, కమ్యూనిటీ ఆర్గనైజర్ ను విధుల నుండి తప్పించిన సం ఘటన జరిగి చాల సంవత్సరా లు అయింది. అప్పటి అధికా రులు విచారణ చేపట్టి ఇందు లో సిబ్బంది ప్రమేయం ఉన్న ట్టు నిర్ధారించి పోలీస్ కేసు పెట్ట డం జరిగింది. దాదాపు అప్ప ట్లో 40 లక్షలు గోల్మాల్ చేసిన ట్టు సమాచారం. ఇదంతా ఓ సిబ్బంది నిర్లక్ష్యం ద్వార జరిగి నట్టు పుకార్లు ఉన్నాయి. అప్ప ట్లో ఓ కమ్యూనిటీ ఆర్గనైజర్ అధికార పార్టీ నాయకుల అం డదండలతో తిరిగి ఉద్యోగంలో కొనసాగుతూ నేటికి జల్సా గా తిరుగుతుంటే ఎ పలుకుబడి ఓ అమాయక ఉద్యోగి ఉద్యో గం ఊడి చేతిలో చిల్లి గవ్వ లే క ప్రాణాలు ఓదిలారు. అప్ప ట్లో ఈ విషయం జిల్లా వ్యాప్తం గా సంచలనం రేపింది. అధికా ర పార్టి కి వత్తాసు పలికి అప్ప టి అధికారులు కమ్యూనిటీ ఆర్గనైజర్ కి తిరిగి ఉద్యోగం లో కి తీసుకున్నారు. దాదాపు 40 లక్షల వ్యవహారం లో ఈయన కి ఉద్యోగం అయితే ఇచ్చారు. కాని నష్ట పోయిన మహిళా సంఘాలకు మాత్రం చిల్లిగవ్వ సహాయం దొరకలేదు. అప్పట్లో సంఘాలకు టొకరా కొట్టి నిధు లు కాజేసి మాయమైపోయిం ది అక్కడ పనిచేసిన అర్పి. ఆ మెను విచారించి అసలునింద తులకు శిక్షలు వేయాల్సిన అ ధికారులు అసలు ఆ విషయా న్నే మర్చి పోయారు. ఇప్పటి వరకు ఆ కేసుకు సంబందించి న పూర్వాపరాలు కుడా గోప్యం గానే ఉన్నాయి. తప్పు చేసి ని ధులు కాజేసేందుకు సహకరిం చిన సదరు ఉద్యోగి మాత్రం ఇ ప్పటికి అవే తప్పులు చేస్తూ జ ల్సాగా తిరుగు తున్నారన్న అ పవాదు ఉంది. ఇలాంటి సం ఘటలనలు పరిశీలిస్తే తప్పు చేసిన వారు దర్జాగా తిరుగు తుంటే తప్పు చేయని అమా యక మహిళలు ఆర్థికంగా నష్ట పోయి బ్యాంకు రుణాలు తిరిగి చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా జి ల్లా యంత్రాంగం ఆ కేసు పూ ర్వాపరాలు పరిశీలించి అసలు నిందితులపై చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు.

**కేవలం డబ్బుల కోసమే ....**

సంఘాలు సమాఖ్యల అభివృ ద్ధి కోసం పనిచేయాల్సిన సి బ్బంది కేవలం డబ్బుల కోసమే పని చేస్తున్నారు. అర్పిలు వ సూలు చేయడం కమ్యూనిటీ ఆర్గనైజర్ లు దండుకోవడం ఇలా జరుగుతుంది వ్యవహా రం. ఇటీవల ఎదో అర్పిలు త న మాట వినడం లేదని చర్య లు తీసుకుంటామని బెదిరిస్తే ఆమె మాటలు వింటే విస్తుపో వాల్సిన పరిస్థితి దాపురించిం ది. లక్షల్లో సంపాదించి మా పై చర్యలు తీసుకునే దమ్ము వా రికెక్కడిది అంటూ మాట్లాడ టం చూస్తుంటే కింది స్థాయి సి బ్బందికి వారు ఎంతగా చులక న అయ్యారో అర్థమై పోతుం ది. వారు లక్షలు కాజేసి దర్జాగా ఉద్యోగం చేస్తుంటే ఎ తప్పు చే యని మాపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తామంటూ బాహాటంగానే చర్చించు కుం టున్నారు. ఇంత జరుగుతున్న వారిని పర్యవేక్షించాల్సిన అధి కారులు మౌన వ్రతం ఎందుకు పడుతున్నారో అర్థం కాని పరి స్థితి.

# చల్లని సేవకు సలామ్





బోథ్, మార్చి 13 (ప్రజా జ్యోతి) బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మీర్ ఇర్షాద్ అలీ అనే ముస్లిం యువకుడు దూర ప్రాంతాల ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ అలీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి పలు పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారని తెలిపారు. దీంతో ముందే ఎండుతున్న ఎండలు ను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం తనకు తోచిన విధంగా కొంతవరకైనా దాహార్తిని తీర్చాలని ఉద్దేశంతో చిన్నపాటి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇలా ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు యువత ఆయన చల్లని సేవకు సలాం అంటూ అభినందించారు. ముఖ్యంగా సేవ ఏదైనా కానీ ఇలా సమాజం పట్ల కష్టాలను అర్థం చేసుకొని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. అలాగే ఏదేమైనా ఇలాంటి కార్యక్రమాలతో మరింతమంది యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు హెూలీ వేడుకలు






బోథ్, మార్చి 13 (ప్రజా జ్యోతి) బోథ్ మండలంలోని దన్నూరు బి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మండల కేంద్రంలోని స్థానిక నాగభూషణం పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలను సంబరంగా నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు కేరింతలతో ఉత్సాహంగా ఒకరికొకరు రంగులు పులుముకుంటూ హెూలీ ఆడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఉత్సాహాన్నిస్తూ వారితో పాటుగా హెూలీని సంతోషాల కేలిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు జీవితాలు సంతోషంగా రంగుల మాయంగానే ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రావుల శంకర్, నాగభూషణం ప్రిన్సిపల్, కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు సేవించి వ్యక్తిమృతి...

బెజ్జూర్ మార్చి 13( ప్రజా జ్యోతి): బెజ్జూరు బుధవారం మండల కేంద్రాన్ని చెందిన కావుడే లక్ష్మయ్య మద్యానికి బానిసై మత్తులో పురుగులమందు సేవించి మృతి చెందాడు. ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన విరాల ప్రకారం మద్యం మత్తులో పురుగుమందు సేవించి ఇంటి సమీపంలో పడి ఉండడంతో వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు 108 లో ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

## ఆనందం అవరోధం కాకూడదు

**మందమర్రి ఎస్ఐ రాజశేఖర్**



మందమర్రి , మార్చి 13 ( ప్రజాజ్యోతి): మందమర్రి పోలీసుస్టేషన్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా కొన్ని నియమ నిబంధనలు చెప్పడం జరిగింది. హెూలీ వేడుకల్లో పాల్గొనే వారు ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు. హెూలీ పేరుతో రోడ్డు మీద వెళ్లే సంబంధంలేని వారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని కూడా సూచించారు. శాంతి విఘాతం సృష్టించిన వారికి అలాగే యువత మద్యం సేవించి రోడ్లపై వచ్చి గందరగోళం చేసినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. పండుగ రోజున నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.

# సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి

## పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి)** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ ఐ లతో రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క అధికారి మీ వ్యక్తిగత జీవితానికి మరియు మీ సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలి. సిబ్బందితో మాట్లాడి దర్బార్ లాంటివి నిర్వహిస్తూ ఏదైనా సమస్యలు ఉంటే వారికి పెద్ద లాగా ఉండి పరిష్కరించాలి. క్రమశిక్షణ, నిబద్ధత తో కష్టపడి సరైన మార్గంలో విధులు నిర్వహించిన్నప్పుడు గుర్తింపు వస్తుంది తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు త్వరితగదిగిన స్పందించి వ్యక్తిగతంగా సంఘటన ప్రాంతానికి వెళ్లాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నట్లయితే విలువైన సమాచారం అనేది దొరుకుతుంది . మంచి పని అనేది ఒకేసారి చేయడం కాకుండా నిరంతరం కొనసాగించాలి. మనం చేసే మంచి పని భవిష్యత్తు తరాలు గుర్తించేలా చేయాలి. ఏదైనా మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందన్నారు మొట్టమొదటిగా స్వీయ రక్షణ పాటించాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదు ఎవరైనా ఒకరు తోడుగా ఉండాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా సమయం వృధా చేయడం పెద్ద తప్పు అవుతుంది. మీ సంకల్ప, నిబద్ధత మీకు గౌరవాన్ని ఇస్తుంది.

# సమాజ రక్షణకు ప్రతి ఒక్కరు సైనికుడై పనిచేయాలి





**వాంకిడి, మార్చ్ 13(ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి సమాజ రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ సమతా సైనికై పనిచేయాలని భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ)జిల్లా అశోక్ మహుల్కార్ అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమత సైనిక్ 98వ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 13.మార్చ్ 1927 లో అంబేద్కర్ రక్షణ కోసం ఏర్పడిందని,ఇప్పుడు అది అణగారిన ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక శిక్షణ తీసుకొని,ఆపద సమయంలో ఆదుకోవడానికి సిద్ధంగా ఉండే వారే సమతా సైనిక్ దళ్ సభ్యులని, అలాంటి వారికి దళిత సమాజ నిర్మించు కొవాలని అప్పుడే తమను తాము రక్షించుకోవాలని అన్నారు. సమాజంలోని స్థితిగతులను గతులను అధ్యయనం చేసి అందరిలో చైతన్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. మహిళ పై జరుగుతున్నా అన్యాయాలను,అత్యాచారాల నుండి విముక్తి కల్గించడానికి పనిచేయడానికి దళిత యువకులు తమకు తాము ఒక సైన్యాన్ని సిద్ధ చేసుకోవాలని,అప్పుడే దుండగుల దాడుల నుండి సమాజాన్ని రక్షిగలుగుతారని అన్నారు. యువత ముందుకు వచ్చి అందరిలో విద్యపై చైతన్యం కల్గించాలని పెర్గోన్నారు.

### ఘనంగా సమతా సైనిక్ దళ్ దినోత్సవం

వాంకిడి మండల కేంద్రంలో గురువారం 98వ సమతా సైనిక్ దళ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నీ సర్వీస్ రోడ్డుపై మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు జయరాం,ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్,సమాజ అధ్యక్షులు విలాస్ కొబ్రాగడే,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బౌద్ధ ఉపాశక్ పాండు జి , హిరీశం,శంకర్ తక్షాండే,విలాస్(ఖామన), విజయ్ ఉప్రే,రోషన్ ఉప్రే, రాంతెకే ప్రతాప్,దుర్గం మనోజ్,చింటూ, బలవంత్ ఉప్రే,దుర్గం ప్రశాంత్, శివాజీ చినార్కర్,దుర్గం,దీపక్ , మహేష్,రమేష్,రాజేశ్వర్, దిలాజీ,జైపాల్, నాగ్సేన్,లడ్డు,తదితరులు పాల్గొన్నారు.





# నగదు రహిత లావ దేవీలు.. శ్రీ నిధి డిపాజిట్ పథకముపై అవగాహనా

**జైనూర్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండల కేంద్రంలోని నాబార్డ్ వారి సౌజన్యంతో సహకార బ్యాంకు జైనూర్ వారి ఆధ్వర్యములో గురువారం రోజున పూల్లారా గ్రామపంచాయతీలో నాబార్డ్ ఎఫ్ ఎల్ సి లోక రాంరెడ్డి మాట్లాడుచు ప్రతి ఒక్కరికి బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాలని అన్నారు ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ నిధి డిపాజిట్ పథకము 400 లారోజులకు అన్ని బ్యాంకులకంటే అధిక వడ్డీ 8.50 శాతము మరియు సీనియర్ సిటిజన్స్ 9 శాతము వడ్డీ ఉంటుందని అనంతరం బంగారు ఆభరణము ల పై గ్రాముకు రూపాయలు 5900 ఇవ్వబడును మరియు నెల సారి వడ్డీ 82 పైసలు మాత్రమే ఉంటుందని తెలిపారు ఈ సందర్భంలో మాట్లాడుతూఖాతాదరులు ఇట్టి సదా అవకాశాలను బ్యాంకు కథదారులు అందరు సద్వినియోగము చేసుకోవాలని కోరారు అనంతరం పి ఎం భీమా పథకాలపై అవగాహనా కల్పించారు అనంతరం సైబర్ నే రాల పై తీసుకోవలసిన జగ్రతాలను తెలియజేశారు ఈ ఖమ్మంలో కళాజాత వై రమేష్ రైతులందరికి అవగానా కల్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుదమేత యస్వంతరావు, ఎక్స్ ఎంపీటీసీ ఆత్రం మెంగరావు ఎక్స్ సర్పంచ్ పటేల్ ఆత్రం కర్ణు డైరెక్టర్ పి ఏ సి ఎస్ కనక రమేష్ సెక్రటరీ పి ఎ సి ఎస్ మరియు రైతులు పాల్గొన్నారు



# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి)** ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో బుధవారం రాత్రి ఆయన ట్రాఫిక్ వ్యవస్థను దగ్గరుండి పరిశీలించారు. పాత బస్టాండ్ నుంచి కాంట్రా వరకు వాహన పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చూడాలని ఏసిపి రవికుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ దేవయ్య ఉన్నారు.




# సహజ రంగులతో హెూలీ పండుగ జరుపుకోవాలని ర్యాలీ

**బెల్లంపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సిలెన్సీ విద్యార్థులు హెూలీ పండుగను సహజ రంగులతో జరుపుకోవాలని గురువారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి మార్కెట్ కాంటా చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ తీశారు. ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ సహజ రంగులతో హెూలీ నిర్వహించుకోవాలని ఎలాంటి విఘాతం కలగదని తెలిపారు. విద్యార్థులు ర్యాలీలో ప్రకృతి, సహజ రంగుల గురించి నినాదాలు చేశారు.



# జిల్లా నూతన ఎస్పీకి అభినందనలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** జిల్లా నూతన ఎస్పీగా నియా మకమైన అఖిల్ మహాజన్ ని గురువారం జిల్లా పోలీసు కా ర్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందననలు తెలిపారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి తో పాటు కార్యక్రమంలో మావల మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, నలి మెల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, కొరటి ప్రభాకర్, అలీ మ్ ఖాన్, సమ్ము తదితరులు ఉన్నారు.

## ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా

# హోలీ పండుగను జరుపుకోవాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** రేపు హోలీ పండుగ సందర్భం గా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తం గా యువత విద్యార్థులు ప్రజల కు సంబంధించి జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ పలు సూచనలు తెలియజేశారు. మొదటగా జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇత రులకు ఇబ్బంది కలిగించ కుం డా పండుగను నిర్వహించు కో వాలని తెలిపారు.యువత, వి ద్యార్థులు మద్యం సేవించి వా హనాలను నడపకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు వహించా లని తెలిపారు. నదులు, వాగు లు, చెరువులలో ఈత రాని వారు వెళ్లకుండా ఉండడం శ్రే యస్కరమని తెలియజేశారు. వాహనాలు నడిపే వారిపై రం గులు చల్లుతూ ఇబ్బందులు కలిగించకూడదని తెలిపారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను పూ యరాదని సూ చించారు. జిల్లా వ్యాప్తంగా ప్ర త్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చె క్పోస్టును ఏర్పాటు చేసి మ ద్యం సేవించి వాహనాలు నడి పే వారిని నియంత్రించడం జ రుగుతుందని తెలిపారు. మైన ర్లకు వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులపై చట్టపరమైన చర్య లు తీసు కోబడతాయని తెలి యజేశారు. యువత రాష్ డ్రై వింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయ కుండా తల్లిదండ్రులు గమనిం చాలని సూచించారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయో గించడం శ్రేయస్కరమని తెలి యజేశారు.

# ఎస్పీని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై విచ్చేసి నూతన ఎస్పీగా ఇటీవ ల బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్‌ను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇం చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి గురు వారం పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా భేటీ అ య్యారు. ఆయనను పూలబో కేతో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అ నంతరం జిల్లాకు సంబంధిం చిన పలు విషయాలపై చర్చిం చారు. ఈ కార్యక్రమంలో మా జీ కౌన్సిలర్లు బండారి సతీష్, సంద నర్సింగ్,యెల్మెల్వార్ రామ్ కుమార్,షేక్ ఇమ్రాన్, ఎన్. ఎస్.యూ.ఐ రాష్ట్ర కా ర్యదర్శి రంగినేని శాంతన్ రా వు,ఐ.ఎన్.టి యు.సి జిల్లా అ ధ్యక్షులు మునిగేల నర్సింగ్, ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఉపా ధ్యక్షులు కొండూరి రవి, నాయ కులు ఎం.ఏ షకీల్, మొహ మ్మద్ రఫీక్, బూర్ల శంకరయ్య, డేరా కృష్ణ రెడ్డి, అల్చెట్టి నాగ న్న, దొగ్గలి రాజేశ్వర్,రతన్, ఎం ఏ కయ్యుమ్,దాసరి ఆశ న్న, అశోక్,నిమ్మల గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### సహచర ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ తో నిరసన తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** బడ్జెట్ సమావేశాల్లో రైతుల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు న్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని ఉద్దేశ పూర్వకంగా గొంతు నొక్కి అ సెంబ్లీ సెషన్ నుంచి సస్పెండ్ చే సినందుకు నిరసనగా బీఆర్ ఎ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, మాజీ మంత్రి హరీష్ రా వు, ఇతర సీనియర్ శాసన స భ్యులందరూ అంబేద్కర్ విగ్ర హం వద్ద నిరసనకు దిగారు.ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాధవ్ స్పీకర్ తీరును ఖం డిస్తూ నిరసన తెలిపారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**బెజ్జూర్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి):** హోలీ పండగ సందర్భంగా ప్రశాంతంగా జరుపుకోవాలని గురువారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్నానాలకు ప్రాణత నదిలో లోతట్టు ప్రాంతాలకు బావులు చెరువులు ప్రమాదకరమైన స్థలాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు సంతోషంగా పండగను నిర్వహించుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.

# కిడ్నీల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి

### అతిగా మాత్రలు తీసుకోవద్దు
### గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పి డాక్టర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి
### కిడ్నీ సంబంధిత వ్యాధులకు రిమ్స్ లో చికిత్సలు జరిపించు కోవాలి
### అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత ప్రజలు కిడ్నీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు కిడ్నీ ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఆదిలాబాద్ రిమ్స్ కు చేరుకొని పరీక్షలు, చికిత్సలు జరిపించుకోవాలని అదిలా బాద్ రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ కోరారు. కిడ్నీ దినోత్స వం సందర్భంగా గురువారం స్థానిక రిమ్స్ లో కేక్ కట్ చేసి కిడ్నీ దినోత్సవం ఘనంగా జరు పుకున్నారు. కిడ్నీ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని చెప్పారు. అతిగా పెయిన్ కిల్లర్ మాత్రలు మందులను వాడకూడదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏమాత్రం అవగాహన లేని ఆర్ఎంపీ డాక్టర్లు మోతాదును మించి చికిత్సలు జరపడం ఇంజక్షన్లు వేయడం మాత్రలు ఇవ్వడం వల్ల అనేక కిడ్నీ సంబంధిత వ్యాధులు సంభవిస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలలో కిడ్నీ వ్యాధులు పట్ల బాధపడేవారు నేరుగా ఆదిలాబాద్ లోని రిమ్స్ కు చేరుకొని పరీక్షలు జరిపించు కోవాలని ఏమైనా వ్యాధులు సంక్రమించిన ట్లయితే ఇక్కడే మెరుగైన చికిత్సలు నిర్వహిం చడం జరుగుతుందని చెప్పా రు. మోతాదులు మించి పెయిన్ కిల్లర్ వాడడం వల్లనే కిడ్నీ సంబంధిత వ్యాధులు సంక్ర మిస్తున్నాయని పేర్కొ న్నారు. కిడ్నీ సంబంధిత వ్యా ధుల నిర్మూలనకు ఆదిలాబా ద్ రిమ్స్ లో ఆధునిక పరిక రాలు ఉన్నాయని మెరుగైన వైద్య చికిత్సలు కూడా అందిం చడం జరుగుతుందని చెప్పా రు. కిడ్నీ లు పనిచేయక పోవ డం వల్ల అనేకమంది మృత్యు వాత పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో అమా యక ప్రజలకు అవగాహన క ల్పించాలని సూచించారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని వెం ట నే ఆదిలాబాద్ రిమ్స్ కు తర లించాలని సూచించారు. కిడ్నీ మరింత మెరుగైన పనిచేయ డం కోసం కొన్ని ఆరోగ్య సూ త్రాలను పాటించవలసిన అవ సరం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అశో క్, డాక్టర్ చందు, డాక్టర్ సా యి నాథ్, సాయి ప్రసూన్ ద యాలసిస్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# నేడే రంగుల హోలీ

## ఆనందాల కేళీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్13 (ప్రజాజ్యోతి).** సంస్కృతికి ప్రతీక సంబురాల వేడుక హోలీ పండుగ వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్దవాళ్లలో తెలియని ఆనందాన్ని నింపుతుంది. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంలో తడిసిపోతుంటారు. చిన్నారులు మహిళలు పెద్దలు జట్లుగా ఏర్పడి తమ వయస్సు వారిని ఈ రంగుల ఆనందంలో భాగస్వామ్యం చేస్తారు. కాళిదాసు మహాకవి ఈ హోలీ పండుగను వర్ణిస్తూ ఇది సూర్యకాంతిలోని ఏడు రంగుల కలయిక అని రంగులు అంటే రాగ రంజిత భావనలు అని అభివర్ణిస్తారు. తరతరాలుగా ఆచార సాంప్రదాయంగా వస్తున్న ఈ రంగుల పండుగకు అనేక పురాణ గాధలు ఉన్నట్లు పెద్దలు చెబుతుంటారు. హోలీ అంటే అగ్నిపునీత అని అర్థం ఈ పండుగ ప్రతి ఏటా ఫాల్గునమాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. దీనిని ఆయా ప్రాంతాల ఆచారాన్ని అనుసరించి కొందరు హోలీ గా కామణి పున్నమిగా ధోలీకోత్సవంగా నిర్వహించుకుంటారు.

### పురాణాల్లో

విష్ణుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు చేసే హరినామస్మరణను ఎలాగైనా వదిలించాలనే నెపంతో హిరణ్య కశివుడు అనేక ప్రయత్నాలు చేస్తాడు అన్ని ప్రయత్నాలలో విఫలమైన తర్వాత చివరకు తన కుమారుడు ప్రహ్లాదుని ఎలాగైనా తుదముట్టించాలని తన సోదరి హోలీ కాను ఆశ్రయిస్తాడు. అగ్ని తన కొట్టకుండా వరాన్ని పొందిన హోలిక ప్రహల్లాదుని ఒళ్లో కూర్చోబెట్టుకొని అగ్నిచితిలో కూర్చుంటుంది కానీ నారాయణ నామస్మరణ నారాయణ నామస్మరణ ప్రభావం వల్ల ప్రహ్లాదుడు అగ్ని తనకు అంటుకోకుండా హోళికాదేవికి అంటుకొని ఆమె బూడిదగుతుంది విష్ణ సంరక్షణ వల్ల ప్రహ్లాదుడు క్షేమంగా బయటకు వస్తాడు ఆనాటి నుండి పౌర్ణమికి ఒకరోజు ముందుగా పాత కర్రలతో సిటీ మంటలు ఏర్పాటు చేసి హోళికా దహనాన్ని నిర్వహిస్తారు రాక్షసుల పరాక్రమం అంతమైందని సంతోషంతోనే ఈ పండుగను జరుపుకుంటారు.

### కన్నయ్య డోలోత్సవం

బాల శ్రీకృష్ణున్ని ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజునే ఊళ్లో వేసినట్లు పురాణాల ద్వార తెలుస్తుంది. పశ్చిమబెంగాల్లో ఈ పండుగ రోజునే శ్రీకృష్ణ ప్రతిమను ఊయలలో వేసి డోలోత్సవం భక్తి శ్రద్ధలతో జరుపుతారు. ఈ ఉత్సవాన్ని డోలికోత్సవం అని పిలుస్తారు. ఈ పౌర్ణమిననే యవ్వన వయస్సులో శ్రీకృష్ణ పరమాత్మ రాధ గోపికలతో రంగు రంగుల పూలతోట ఆటలాడడని ప్రశస్తి. కన్నయ్య పెరిగిన బృందావనం ,మధురలలో 16 రోజులు ఈ పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.



## భర్తలు చనిపోతే వారి పెన్షన్ భార్యలకు

### ఇచ్చోడ ఎంపిడిఓ

**ఇచ్చోడ రూరల్ మార్చి 13, (ప్రజా జ్యోతి)** వృద్దాప్యం పెన్షన్ పొందుతూ అనివార్య కారణాలవల్ల మృ తి చెందిన భర్తలకు సంబంధించిన పెన్షన్ వారి భార్యలకు ఇ వ్వడం జరుగుతుందని ఇచ్చో డ ఎంపిడిఓ తెలిపారు. పెన్షన్ పొందుతూ మధ్యలో నిలిచి పోయిన ఎడల కూడా వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని వాటి కారణాలు తెలుసుకొని తిరిగి వారికి పెన్షన్ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసు కున్న వారికి ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి అనుమ తులు రాలేదని, ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వారందరికీ అర్హులైన వారినీ గుర్తించి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.



## ఇచ్చోడలో ఘనంగా కాముని దహనం

**ఇచ్చోడ రూరల్ మార్చి 13, (ప్రజా జ్యోతి)** హోలీ రంగు పండుగను పుర స్కరించుకొని ఒకరోజు ముం దుగా పౌర్ణమి నాడు జరుపు కునే కాముని దహనం ఇచ్చోడ మండల కేంద్రంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఇచ్చోడ మాజీ మండల అధ్య క్షుడు గ్రామ పెద్ద నిమ్మల ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఈ కాముని దాహనం నిర్వహించారు. వారి గృహం నుంచి భాజా భజంత్రీ లతో పూజా సామాగ్రిలతో ర్యాలీగా వచ్చి ఇచ్చోడలోని సిరికొండ బస్టాండ్ వద్ద ఈ కాముని దాహనం నిర్వహిం చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కాముని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ తో పాటు గ్రామ అభివృ ద్ధి కమిటీ సభ్యులు మాజీ ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏనుగు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం నా రాయణ రెడ్డి, హనుమాన్ సాయి ఆల య కమిటీ అధ్యక్షుడు గూడూ రు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీ టీసీ సభ్యుడు నిమ్మల శివారె డ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లు (ఎటిసి) ఏర్పాటు చేయాలి





### రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఐఏఎస్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 13, (ప్రజా జ్యోతి)** నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను పిటిసి లను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ లేబర్ ఎంప్లాయ్మెంట్ శిక్షణ శాఖ అధికారి సంజయ్ కుమార్ ఆదేశించారు. తెలం గాణ రాష్ట్రం లో ఐటిఐ, ఎటి సి లు లేని గ్రామీణ నియోజక వర్గాలలో స్థల సేకరణ కై గు రువారం సంజయ్ కుమార్ ఐ ఏ ఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ , లేబర్ ఎంప్లాయిమెంట్ శిక్షణ శాఖ నిర్వహించిన జూమ్ మీ టింగ్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరె న్స్ నుండి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి పాల్గొ న్నారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపా ధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వ ర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని గురు వారం జిల్లా కలెక్టర్ లతో జూ మ్ మీటింగ్ ద్వారా సమీక్ష ని ర్వహించారు. ఇప్పటికే రాష్ట్రం లో 70 ఏటీసీ కేంద్రాల నిర్మా ణాలు వివిధ దశల్లో కొనసా గుతున్నాయని,ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో కనీసం ఒకటి చొప్పు న అడ్వాన్స్ టెక్నాలజీ సెంట ర్లను ఏర్పాటు చేయాలని ప్రభు త్వం నిర్ణయించిందని తెలి పారు. దీనిని దృష్టిలో ఉంచుకొ ని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తి స్తూ సమగ్ర వివరాలతో కూడి న నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్రంలో సు మారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజక వ ర్గాలలో నెలకొల్పాలని ప్రభు త్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశా లు పొందేందుకు సూచించారు. స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్ల యితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్ లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని, త ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక ప రిశ్రమలలో ఉపాధి అవకాశా లు లభిస్తాయని, ఈ అంశాల ను పరిగణలోకి తీసుకొని అ నువైన ప్రదేశాలలో అందుబా టులో ఉన్న స్థలాల వివరాల తో కూడిన నివేదికలను సోమ వారం లోగా సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించా రు. ఈ సందర్భంగా జిల్లా పాల నాధికారి రాజర్షి షా మాట్లాడు తూ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం లో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాన్ని గు ర్తించి పూర్తి వివరాలతో కూడి న నివేదికను సోమవారం లో గా పంపిస్తామని తెలిపారు. ఈ జూమ్ మీటింగ్ లో ఆర్ డి ఓ వినోద్ కుమార్, ఐ.టి.ఐ కళా శాల ప్రిన్సిపల్స్, రెవెన్యూ సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు.